

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

18 మే 2025 పేజీలు : 08


# సైనికా.. జోహార్లు

ఘనంగా తిరంగా ర్యాలీ

కోవూరు వీధులు వందే మాతరం, భారత్ మాతాకి జై నినాదాలతో ప్రతిధ్వనించాయి. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల పతాకాలు చేతబట్టి కోవూరు బజారు సెంటర్ నుంచి తహసిల్దార్ ఆఫీస్ వరకు సాగిన తిరంగా ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తిని చాటారు.

- బజారు సెంటర్ నుంచి తహసిల్దార్ ఆఫీస్ వరకు సాగిన తిరంగా ర్యాలీ
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 100 మీటర్ల జాతీయ జెండా
- ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ సంబరాలలో పాల్గొన్న ప్రజలు
- మాతృభూమి రక్షణలో అశువులు బాసిన తెలుగు వీరుడు మురళి నాయక్‌కు ఘన నివాళులు






లోపల పేజీలో

మొక్కల పెంపకంతోనే..

# పర్యావరణ పరిరక్షణ



- ప్రతి ఇంట్లో రూఫ్‌టాప్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలి
- మొక్కలు నాటడం.. సంరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత
- బీట్ ద హీట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నెల్లూరు నగరంలోని రిత్విక్ ఎన్ క్లేవ్‌లోని వాటర్‌ట్యాంక్ పార్కులో శనివారం బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, నగర కమిషనర్ నందన్, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతినెలా మూడోశనివారం స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర పేరుతో -మిగతా 2లో

మోడల్ పంచాయతీగా కమ్మవారిపాలెంని

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల

# అభివృద్ధి చేస్తా




2లో..

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఆనంద్



2లో

2029 ఎన్నికల్లో

# బీజేపీతో కలిసి నడుద్దాం

- మాజీ సీఎం జగన్‌కు సూచించిన మాజీ మంత్రి ప్రసన్న
- మనం తప్పు చేశాం.. సరిదిద్దుకుందాం
- మోదీ, జగన్ ప్రజా నాయకులు



6లో..


# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన వసతులతో నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం నగరంలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ బ్లాక్‌ను కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. ఫిజియోథెరపీ ఎక్విప్‌మెంట్‌ను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఆసుపత్రిలో పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. తాను బాధ్యతలు చేపట్టినప్పుడు వేస్ట్ డిస్పోజల్ సమస్య వుందని, దానిని కూడా పరిష్కరించినట్లు చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న నిధులతో ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ఆసుపత్రిలో వైద్యసేవలు, వసతుల పర్యవేక్షణకు ఒక డిప్యూటీ కలెక్టర్‌ను కూడా ప్రభుత్వం నియమించినట్లు చెప్పారు. ఆసుపత్రిలో డిప్యూటీ కలెక్టర్‌కు ఒక ప్రత్యేక కార్యాలయం కూడా ఏర్పాటు చేశామని, ఆసుపత్రి ప్రాంగణంలో పలుచోట్ల వారి ఫోన్‌నెంబరును డిస్‌ప్లే చేసినట్లు చెప్పారు. రోగులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా డిప్యూటీ కలెక్టర్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్న ఆరోగ్యశ్రీ సేవలను జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. నెల్లూరు నగరంలోని పలువురు ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దాతలు, పారిశ్రామికవేత్తలు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రభుత్వ సహకారంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మడపర్తి శ్రీనివాసులు, మొగరాల సురేష్, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర, వైద్యులు మస్తాన్‌బాషా, గోవిందు, గీతాదేవి, ఫిజియోథెరపీ వైద్యులు జాహ్నవి, లహరి, ఎస్తేర్, పద్మ, వినయ్‌కుమార్, స్పందన, చంద్రకళ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పంచాయతీగా కమ్మవారిపాలెంని అభివృద్ధి చేస్తా



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కమ్మవారిపాలెం పంచాయతీని మోడల్ పంచాయతీగా అభివృద్ధి చేస్తానని, తద్వారా మండలంలోని అన్ని పంచాయతీలకు ఆదర్శంగా నిలిపి అన్ని పంచాయితీల అభివృద్ధికి కృషి చేస్తామని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కమ్మవారిపాలెంలో కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అధికారులతో కలిసి పంచాయతీ అభివృద్ధిపై చర్చించారు. సచివాలయం వద్ద మొక్కలు నాటారు. సచివాలయం పైస్లాబుకు వైట్‌వాష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూగజీవాలు కోసం నిర్మించిన నీటి తొట్టిని సందర్శించారు. సోక్ ఫీట్‌ల నిర్మాణాలను పరిశీలించారు. చెత్త రిక్షాను ప్రారంభించారు. గ్రామానికి అవసరమైన రోడ్ నిర్మాణం, కల్వర్టు, మోడల్ స్కూల్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామనీ ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నేతలు అప్పలనాయుడు, పెంచాల నాయుడు, సీనియర్ నేతలు జయచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, వినోద్ నాయుడు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, తిరుమలరెడ్డి, మధుసూదన నాయుడు, అధికారులు, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరంగా ర్యాలీ



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు వీధులు వందేమాతరం, భారత్ మాతాకి జై నినాదాలతో ప్రతిధ్వనించాయి. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల పతాకాలు చేతబట్టి కోవూరు బజారు సెంటర్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు సాగిన తిరంగా ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తిని చాటారు. గగన తల యుద్ధంలో పాకిస్తాన్ వెన్ను విరిచిన మనదేశ సైనికుల శౌర్య పరాక్రమాలు ప్రశంసించే నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగాలను బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, వీరేంద్ర నాయుడు, ఇంతా మల్లారెడ్డిలు కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలు కూల్చి పాక్ ముష్కర మూకలను మట్టుపెట్టిన వైనాన్ని ప్రజలకు వివరించారు. మరోసారి తోక జాడిస్తే.. ప్రపంచ పటంలో పాకిస్తాన్ కనపడదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా మాతృభూమి రక్షణలో అశువులు బాసిన తెలుగు వీరుడు మురళి నాయక్‌కు ఘన నివాళులు అర్పించారు. ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాలలో పాల్గొన్న ప్రజానీకానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు. తిరంగా ర్యాలీ విజయవంతం చేయడంలో సహాయ సహకారాలు అందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, కోవూరు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డిపాళెం అర్బన్, రూరల్ మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరు శ్రీహరి రెడ్డి, ఎకోళ్ళ పవన్ కుమార్ రెడ్డి, గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్‌లతో పాటు జీవీఎన్ శేఖర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ సేవా కమిటి అధ్యక్షులు తిరుమూరు అశోక్ రెడ్డి, సీనియర్ తెలుగుదేశం నాయకులు బత్తుల హరికృష్ణ, అమరేందర్ రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, మోర్ల మురళి, బిజెపి నాయకులు రాఘవేంద్ర, జనసేన నాయకులు గుడి హరి కుమార్‌రెడ్డి, చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, శేఖర్, అల్తాఫ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జేసీ కార్తీక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రజలను భాగస్వామ్యం చేస్తుందని తెలిపారు. ఈసారి పర్యావరణ పరిరక్షణ కోసం "బీట్ ది హీట్" అనే అంశంపై చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరు చేపట్టాలని సూచించారు. కళాశాల ప్రాంగణం లో సుమారు 200 మొక్కలను నాటి సంరక్షించే బాధ్యతను చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ పర్యావరణ పరి రక్షించేందుకు కృషి చేస్తామని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో 53, 54 డివిజన్ల కార్పొరేటర్లు దేవరకొండ సుజాత, షేక్ సఫియా బేగం, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈఈ రహంతు జానీ, డీఈ రఘురామ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

*(మొదటి పేజీ తరువాయి)*



ప్రభుత్వం పర్యావరణ హితం కోసం ప్రత్యేక థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వారం బీట్ ద హీట్ పేరుతో వేసవి ఉష్ణోగ్రతలను తగ్గించుకోవడం, ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మెప్మా ఆధ్వర్యంలో 10 వేల కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పట్టణప్రాంతాల్లో భారీగా పెరుగుతున్న భవన నిర్మాణాల వలన రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువగా పెరిగే అవకాశం ఉందన్న కలెక్టర్, ఉష్ణోగ్రతలు కొంతమేరైనా తగ్గించేందుకు కిచెన్ గార్డెన్స్, రూఫ్‌టాప్ గార్డెన్స్ పట్ల మహిళలు ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. దీంతో ఇంటికి అవసరమయ్యే కూరగాయలు కూడా లభిస్తాయని, ఖర్చు తగ్గుతుందని, పర్యావరణం మెరుగుపడి ఆహ్లాదకర వాతావరణం లభిస్తుందన్నారు. మనసుకు కూడా ప్రశాంతత లభిస్తుందన్నారు. జిల్లాలో మెప్మా సభ్యులు సుమారు 200 మంది వరకు ఈ తరహా గార్డెన్స్‌ను తమ ఇంటిలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మరో ఆరు నెలల్లో సుమారు 10వేల మందికి అవగాహన కల్పించి కిచెన్ గార్డెన్స్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. ప్రతిఒక్కరూ స్థానికంగా ఖాళీగా వున్న స్థలాల్లో మొక్కలను నాటాలన్నారు. భవిష్యత్‌తరాల ప్రయోజనాల కోసం మొక్కలను నాటడం.. వాటిని సంరక్షించడం మనందరి బాధ్యతగా భావించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జాషువా, కార్పొరేషన్ అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీరజ ఇంట్లోని రూఫ్ టాప్ గార్డెన్లను సందర్శించిన కలెక్టర్



నగరంలోని పొదలకూరురోడ్డు లేక్‌వ్యూ కాలనీలో గల ప్రైవేటు ఉపాధ్యాయురాలు నీరజ ఇంటిని కలెక్టర్ ఆనంద్ సందర్శించారు. ఇంటి వరండాలో, మిద్దెపైన కూరగాలు, పండ్లు, పూలు మొదలైన మొక్కలను పరిశీలించి నీరజ కుటుంబ సభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మొక్కలను ఎలా పెంచుతున్నారు.. ఎలాంటి ఉపయోగాలున్నాయి.. ప్రతిరోజూ ఎంత సమయం కేటాయిస్తున్నారు.. మొదలైన వివరాలను నీరజను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. తమ ఇంటికి అవసరమయ్యే కూరగాయలు తామే పండించుకోవడంతో పాటు మొక్కల పెంపకంతో మనసుకు ఆహ్లాదకరంగా ఉంటుందని, మంచి ఆహారం లభించడంతోపాటు వేసవి ఉష్ణోగ్రత ప్రభావం కూడా తగ్గుతుందని.. ఇలా చాలా ప్రయోజనాలున్నాయని నీరజ కలెక్టర్‌కు వివరించారు. తన భర్త సురేష్ సహకారంతోనే ఈ మొక్కల పెంపకం సాధ్యమైందని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించి మెప్మా గ్రూపుల్లోని మహిళలకు ఇంట్లోనే మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాలని, ఇందుకు మెప్మా తరపున సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. నీరజ కుటుంబ సభ్యులతో కలెక్టర్ గ్రూపు ఫొటో దిగారు. నీరజ కుటుంబాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్థానిక మహిళలందరూ కూడా మొక్కలు బాగా పెంచాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ రాధమ్మ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించండి : ఎంపీపీ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండలం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బోయళ్ల పద్మజారెడ్డి, అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. పంచాయతీల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలన్నారు. తడిచెత్త పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పారిశుద్ధంపై పలు పంచాయతీ నుండి ఫిర్యాదులు వచ్చాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలలా విద్యార్థులు, అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకు మండల ఎంఈఓలు జ్యోతి, డి.సాయి ప్రసాద్‌లను ఎంపీపీ, పద్మజా రెడ్డి, మండల




అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో ప్రసాద్, తహసిల్దార్ శ్రీరామకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ, ఖాదర్ మస్తాన్, ఆర్డబ్ల్యుసి ఏఈ, రవితేజ, హౌసింగ్ ఏఈ అశోక్, ఏపీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఈ యాసిన్, మధుమోహన్, ఈవోపీఆర్డి రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని భాష, పంచాయతీ కార్యదర్శులు, ఏవో అరుణ, ఏపీఎస్పీడీసీఎల్ లైన్ ఇన్స్పెక్టర్ బ్రహ్మానందం, ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు.

## రాపూరులో వ్యక్తి దారుణ హత్య



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు నడిబొడ్డున కూల్ డ్రింక్ షాప్ నడుపుకొని జీవనం సాగిస్తున్న రాపూరు పట్టణానికి చెందిన షేక్ షఫీ దారుణ హత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి పది గంటలకు షాప్ మూసి వేసి ఇంటికి వెళుతున్న సమయంలో స్థానిక పశువైద్య శాల దగ్గరకి రాగానే అప్పటికే మాటు వేసి వున్న గుర్తు తెలియని వ్యక్తులు అతన్ని కొట్టి కారులో ఎక్కించుకుని పరారయ్యారు. కుటుంబ సభ్యులు ఎంతకీ ఇంటికి రాకపోవడంతో వెతుకులాట ప్రారంభించారు. ఎంతకీ ఆచూకీ లభ్యం కాలేదు. శనివారం తెల్లవ్నాజామున రాపూరు మండలం తాతిపల్లి సమీపంలో శవమై తేలడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. విషయం తెలుసుకున్న కండలేరు పోలీసులు ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్, రాపూరు సీఐ సత్యనారాయణతో కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కావలిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడోవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర వారోత్సవాల్లో భాగంగా శనివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి పురపాలక సంఘం కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మొదటి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎండీ ఫిరోజ్, 2వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబుతో కలసి సెల్ఫీ పాయింట్ వద్ద స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రపై ప్రతిజ్ఞ చేసి, చేయంచి అక్కడ మొక్కలు నాటారు. అనంతరం సెల్ఫీ పాయింట్ నుండి ర్యాలీగాబయలు దేరి ఆర్టీసీ బస్టాండ్ వరకు వెళ్లి వేసవి సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు, ఆర్‌టిసి సిబ్బందికి మజ్జిగ, ఓఆర్ఎస్, ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పురపాలక సంఘ మేనేజరు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీర్లు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటా : కొణతం రఘుబాబు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తనపై నమ్మకం ఉంచి రెండవసారి మండల అధ్యక్ష పదవి కట్ట పెట్టినందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని కొణతం రఘుబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షంలో ఉన్నా అధికారపక్షంలో ఉన్నా నిత్యం ప్రజల పక్షాన ఉంటూ విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకున్న టీడీపీ నాయకులు ఎంపీటీసీ కొణతం రఘు బాబును తోటపల్లి గూడూరు మండల అధ్యక్ష పదవి వరించింది. శుక్రవారం సోమిరెడ్డి అధ్యక్షతన తోటపల్లి గూడూరు మండలం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నాయకులందరూ రఘు బాబు పేరును ప్రతిపాదించగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తోటపల్లి గూడూరు మండల అధ్యక్షుడిగా రఘుబాబును ఖరారు చేశారు. కొణతం మాట్లాడుతూ.. తనను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఇతర టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో పార్టీకి విధేయుడిగా పదవికి వన్నె తెచ్చేలా నడుచుకుంటానని మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఊరిబిక్ష కార్యక్రమంలో పంచముఖ ఆంజనేయుడు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** హనుమత్జయంతిని పురస్కరించుకుని ఈనెల 22వ తేదీన ప్రాణ ప్రతిష్ట గావించబడుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారు శనివారం ఊరిభిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. గానుగపెంట శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం ఆలయం నుండి పట్టణంలో భిక్షా కార్యక్రమం చేపట్టారు. భక్తులు తమకు తోచిన విధంగా బియ్యము పప్పులు, నగదు స్వామివారికి సమర్పించుకున్నారు. ఈ దీక్ష ద్వారా వచ్చిన సామాగ్రితో విగ్రహ ప్రతిష్ట రోజు గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం 20, 21 22వ తేదీలలో జరుగుతాయని కావున భక్తాదులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ప్రతిష్టా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## వ్యక్తిపై కర్రలతో దాడి.. తలకు బలమైన గాయాలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం తురిమెర్ల గ్రామంలో పెన్సింగ్ రాళ్ళకు బర్రెలు కట్టొద్దని సమిడిబోయిన రమాదేవి అనటంతో ఇంటి పక్కనే సూరేపల్లి శ్రీకాంత్, సూరేపల్లి వెంకట రమణయ్య, సూరేపల్లి శ్రీనివాసులు కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో మహిళ అని చూడకుండా సమిడిబోయిన రమాదేవిని సూరేపల్లి శ్రీనివాసులు జుట్టు పట్టుకుని బూతులు తిడుతూ రోడ్డు పై ఈడుస్తూ దాడి చేశారు. సమిడిబోయిన సంపత్‌ను సూరేపల్లి శ్రీకాంత్ ఇనుప రాడ్‌తో దాడి చేయగా తలకు బలమైన గాయాలు అయ్యాయి. అలాగే సమిడిబోయిన సంతోష్‌ను సమిడిబోయిన శ్రీనివాసులుపై కర్రలతో దాడి చేశారు. అన్న కుటుంబం దాడి జరుగుతుందని అడ్డు కోవడానికి పోయిన సమీడిబోయిన సుధాకర్ ను చేతిపై కర్రతో దాడి చేశారు. ఈ మేరకు బలమైన సమిడిబోయిన సంపత్‌ను గూడూరు ఏరియా ఆసుపత్రిలో చేర్పించగా తలకు ఐదు కుట్లు వేసి ఒంటిపై గాయాలకు చికిత్స అందిస్తున్నారు. పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరంగా యాత్రను జయప్రదం చేయండి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఆదివారం జరగబోయే తిరంగా యాత్రను జయప్రదం చేయాలని మర్రిపాడు మండల టీడీపీ కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అందువలన మర్రిపాడు మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ సైనికులు, అన్నీ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనవలసినదిగా కోరారు. ఈ యాత్రలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి భారత సైన్యానికి మద్దతుగా తమ ఐఖ్య మత్యాన్ని చాటవలసినదిగా కోరారు.

## రైతు సదస్సుకు బ్రహ్మదేవి రైతులు హాజరు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రహ్మదేవి గ్రామం నందు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థిని, విద్యార్థులు, డాక్టర్ శాంతి, డాక్టర్ జోష్నాసంయుక్త ఆధ్వర్యంలో రైతు సదస్సు జరిగింది. మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ డాక్టర్ లోకేష్ బాబు,హెూమ్ సైన్స్ సుజాత, అసిస్టెంట్ ప్రొఫెసర్ దీప్తి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శాంతి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టిన రైతు సదస్సు గ్రామస్తులు సహకారంతో చేసామని తెలిపారు. డాక్టర్ జోష్న మాట్లాడారు. రావేపులో భాగంగా బ్రహ్మదేవి గ్రామస్తులు వ్యవసాయ కళాశాల విద్యార్థులకు ఎంతో సహకారం ఇచ్చినట్లు అన్నారు. వ్యవసాయం మెలకువలను నేర్పినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. సోషల్ సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ లోకేష్‌బాబు గ్రామంలోని రైతులకు వివిధ వ్యవసాయ సాంకేతికగా పరిజ్ఞానాన్ని వివరించారు. నాయకులు రమేష్ కుమార్, విష్ణువర్ధన్ రావు, సతీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూల వాయిదా

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక స్త్రీ శక్తి భవనంలో శనివారం ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి లబ్ధిదారులకు జరగాల్సిన ఇంటర్వ్యూలు వాయిదా వేసినట్లు ఎంపీడీవో అప్పాజీ తెలిపారు. తిరిగి ఇంటర్వ్యూ ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామన్నారు. ఓబిఎంఎస్ సైట్ ఓపెన్ అయ్యి ఉన్నందున అర్హులై ఉండి ఇంకా దరఖాస్తు చేసుకొనేవారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే మైనార్టీ రుణాల కోసం మైనార్టీలు కూడా ఓబిఎంఎస్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# అవసరం లేనియెడల బయటకు రావద్దు : చైర్ పర్సన్

**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల 3వ శనివారం చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగం గా ఉదయం 8.00 గంటలకు హరివిల్లు నందు బొరుగుల మిషన్ వీధి నుండి చలివేంద్రం వరకు బీట్ ధ హీట్ వేసవి కాలంలో తీసుకోనవలసిన జాగ్రత్తలపై చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన వైస్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతి నిధులు, మెప్మా సిబ్బంది, సచివాలయ కార్యద ర్శులు తదితరులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడు తూ.. వేసవి కాలంలో అవసరం లేనియెడల బయటకు రావద్దుఅని, ప్రజలు ప్రతి ఇంటి ముందు చెట్లు నాటి పరిరక్షించడవలెనునని చెట్ల ద్వారా ఎండలు నుంచి ఉపశమనం కలుగుతుం దని తెలియజేశారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణో గ్రతలు మన ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయన్నారు. అందుకే శనివారం మనం (బీట్స్ ద హీట్) అనే అంశంపై అవగా హన కలిగించుకుంటాంఅని అన్నారు. ఈ వేడిని సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి మన ప్రజలం దరికీ తెలియచేయటమేమనగా నీరే జీవనం”



అన్నట్లు, వేసవిలో ఎక్కువ నీరు తాగడం అత్యంత అవసరంఅని తెలియజేసారు. రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి, కాఫీ, టీ, సోడా వంటి డిహైడ్రేట్ చేసే పానీయాలు తగ్గించండిఅని తెలి పారు. వేసవిలో తేలికైన, ఆహారం తీసుకోవడం ముఖ్యం. ఇంటి వాతావరణాన్ని చల్లగా ఉంచుకో వాడానికి రూఫ్ టాప్ గార్డెనింగ్ చేయండి, పైక ప్పుకి వైట్ కూలింగ్ పెయింట్ వేయించండి అని అన్నారు. బయట ప్రయాణించేటప్పుడు గొడుగు లేదా తలపాగా వాడండి, 11 గంటల నుంచి మధ్యాహ్నం 4గంటల వరకు బయట తిరగకండి, ప్రతీ ఇంటిలో మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడుకుందాం. నగర పంచాయతి పరిధిలో చెత్తను రోడ్డపై, సైడ్ కాలువలలో వేయకుండా చెత్త తరలించు వాహన ములకు అందజేయవ లెనునని తెలియజేసారు. కార్యక్రమంలో 10వ కౌన్సిలర్ మల్లారెడ్డి దంపతులు వారి ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి చిన్నపాటి వనం తయారుచేసిన కారణంగా వారికి శాలవతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా మూడవ శనివారం వేసవిని అధిగమించడం ఎలా అనే కార్యక్రమాన్ని స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండ తీవ్రతను గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా తీసుకునే చర్యలు అలాగే వ్యక్తులు స్వయంగా తీసుకుని జాగ్రత్తలను తెలియజేయాలన్నారు. పథకం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాల ద్వారా రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టంను అలాగే సోప్ పిట్ నిర్మాణాలను గురించి ఉపాధి హామీలో జాబ్ కార్డులు పొందిన వారికి పూర్తి విషయాన్ని తెలియజేయాలన్నారు. తమ స్వగృహంలో నీటి గుంటను తవ్వుకొని వృధా నీటిని ఆ గుంటలోకి వెళ్ళేటట్లు చేయాలన్నారు. ఆ విధంగా చేయడం వలన భూగర్భ జల శాతం పెరుగుతుందని నీటి అవసరాలకు ఇబ్బంది కలగదు అన్నారు. సోప్ పిట్ (నీటి గుంట) తవ్వుకునేందుకు ప్రభుత్వం ద్వారా 6000 రూపాయలు మంజూరు అవుతుందని తెలిపారు. అలాగే అటవీ ప్రాంతంలో కానీ దూర ప్రాంతాలలో గాని పశువులు జీవాలు మేతకు వెళ్ళినప్పుడు నీరు త్రాగేందుకు అవసరమైన నీటి గుంటలను ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయాల్సి ఉందన్నారు నీటి గుంటకు 35 వేల రూపాయలు ఉంటున్న ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. నీటి గుంటకు నేటి సరఫరా పంచాయితీ చేపట్టాలన్నారు. మన మండలంలో 33 నీటి గుంటలు మంజూరయ్యాయని ఇప్పటికే 10 పూర్తి చేశామని మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామన్నారు. అలాగే వేసవి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం రెండు చలివేంద్రాలు ప్రారంభించారు. స్థానిక కళ్యాణ మండపం వద్ద ఒకటి రెండవది కూరగాయల మార్కెట్ వద్ద మరొకటి ప్రారంభించారు. ప్రస్తుతం ప్రజలు తమ తమ ఇళ్లలో ఎయిర్ కండిషన్‌ను ఏర్పాటు చేసుకున్నారని దానికి బదులుగా కూలింగ్ పెయింటును వాడుకున్నట్లయితే వడదెబ్బ నుంచి రక్షించుకోవచ్చు అని విద్యుత్తును ఆదా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఎక్కువ శాతం మంచి నీళ్లు తీసుకుంటూ శీతల పానీయాలు జోలికి వెళ్లకుండా ఉండటమే మంచిది అన్నారు వెళ్ళేటప్పుడు తలకు టోపీగాని టవల్ గాని చుట్టుకుని వెళ్లాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు ఉదయాన్నే ఆరు గంటల్లోపు పనిలోకి వెళ్ళినట్లయితే ఎండ తీవ్రమయ్యే సమయానికి ఇంటికి తిరిగి రావచ్చని తెలిపారు. సీనియర్ సిటిజన్లో ఎండ తాపానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. కావున ఎండ తీవ్రతను తగిన జాగ్రత్తలు వహించి తప్పించుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు పలువురు ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు ఉద్యోగులు బీపీ షుగర్ తదితరాలను చెక్ అప్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, ఈఓపిఆర్డి గోపికృష్ణ, వార్డు సభ్యులు కళ్యాణ్, నాయకులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి, వీరితోపాటు సచివాలయ వైద్య ఆరోగ్యశాఖ డిఆర్డిఏ వెలుగు సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి రైతు నేత మాలకొండ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాం తాల్లో పండిస్తున్న పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కావలి రైతు సంఘాల సమైక్య కావలి డివిజన్ కన్వీనర్ మాల కొండరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఏడాది 140 మిలియన్ల కిలోల పొగాకు పంట సాగుకు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిందని తెలిపారు. కానీ ఆరుగాలం కష్టపడి ఖర్చులు పెరిగి సాగుచేసిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని ఆవేదన చెందారు. కిలోకు 300 రూపాయలు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కృషి చేయాలని కోరుతున్నాం. పొగాకు బోర్డు ప్రేక్షక పాత్ర వహించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆరుగాలం కష్టపడి మెట్ట పొలాల్లో పొగాకు పంటను పండించిన రైతులకు ఖర్చులు రాక ఇబ్బంది పడుతున్న పొగాకు రైతులను ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్న పొగాకు రైతులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పొగాకు రైతులను ఆదుకునే విధంగా పొగాకు బోర్డు ఆయా ప్రైవేటు కంపెనీల వాళ్ళతో చర్చించి కిలో 300 రూపాయలు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషిచేసి పొగాకు రైతన్నన్ని ఆదుకోవాలని పార్లమెంట్ సభ్యులు ప్రత్యేకంగా కేంద్ర వాణిజ్య మంత్రులతో శాఖతో చర్చించి పొగాకు రైతులు ఆదుకోవాలని కోరారు.

# పంచాయతీ ఈఓగా అదనపు బాధ్యతలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డిగా బాధ్యత నిర్వహిస్తున్న గోపికృష్ణ పంచాయతీ ఈవోగా అదనపు బాధ్యతలను శనివారం స్వీకరించారు. ఇక్కడ ఈవోగా పనిచేస్తున్న శివకుమార్ సస్పెన్షన్కు గురికావడంతో ఆయన స్థానంలో గోపి కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులతో అందరూ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా అందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా పనిచేసే ప్రతి ఉద్యోగి సమానమైన అంటూ అందరూ కలిసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.సుజనా జూనియర్ సహాయకులు శ్రీనివాసులు పంచాయతీ సిబ్బంది రాయుడుఉన్నారు.

# కార్యకర్త మృతికి ఎమ్మెల్యే సోమిరెడ్డి శ్రద్ధాంజలి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని రామదాసు కండ్రిగ పంచాయతీ నాయుడు పాళెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లి తిరుపాలు మృతిచెందిన విషయం తీవ్ర విచారాన్ని కలిగించిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం తిరుపాలు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఓ అంకితభావంతో పనిచేసే విశ్వసనీయ కార్యకర్తను కోల్పోయింది. పార్టీ అభివృద్ధికి మల్లి తిరుపాలు చేసిన సేవలు మరువలేనివి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు.

# పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం రెండు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న కళ్యాణ మండపం వద్ద ఒకటి మరొకటి కూరగాయల మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం హౌ టు హిట్ బీట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు జన సమూహం ఉన్న చోట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్దేశిందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రెండు చోట్ల ప్రస్తుతానికి ఏర్పాటు చేశామని మిగిలిన ప్రాంతాలలో దాతలు గాని మరెవరైనా కానీ ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పరిసర ప్రాంతాల నుండి ఎంతోమంది వివిధ రకాల పనులపై వింజమూరుకు వస్తుంటారని మధ్యాహ్న సమయంలో ఎండ వేడి మీకు తట్టుకోలేక ఇబ్బందులు పడకుండా చలివేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. కావున పట్టణంలో అవసరమైన చోట్ల చలివేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచిఎన్ సుజన ఈవోపిఆర్‌డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, బండారు సత్యనారాయణ, మద్దూరు రాజగోపాల్ రెడ్డి, కళ్యాణ్, రమణారెడ్డి, గ్రామస్తులు, వెలుగు సచివాలయం వైద్యశాఖ సిబ్బంది, పంచాయితీ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 2029 ఎన్నికల్లో బీజేపీతో కలిసి నడుద్దాం

- మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు సూచించిన మాజీ మంత్రి ప్రసన్న
- మనం తప్పు చేశాం.. సరిదిద్దుకుందాం
- మోదీ, జగన్ ప్రజా నాయకులు



**కోవూరు, మేజర్‌న్యూస్ :** 2029లో జరిగే జమిలీ లేదా సాధారణ ఎన్నికల్లో వైసిపి బిజెపితో పొత్తు పెట్టుకుంటే మంచిదని నెల్లూరు జిల్లా మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి సూచించారు. కోవూరులో నూతనంగా ఏర్పాటు చేసిన వైసీపీ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ అంటే టీడీపీకి చంద్రబాబుకు నచ్చదని గుర్తు చేశారు. గతంలో కూడా మోదీ హైదరాబాదుకు వస్తే ఉరితీస్తానని చంద్రబాబు అన్నట్లు గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకొని లాభాలు పొందుతున్నాడని అన్నారు. 2019 ఎన్నికల తర్వాత కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి మిత్రులుగా ఉన్నారని అలాంటి సమయంలో కేంద్రంలో మోడీ నాయకత్వం పరిధిలో ఏ బిల్లు తీసుకొచ్చినా కూడా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి వాటికి ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. అలా జగన్మోహన్ రెడ్డికి మోడీకి మంచి సంబంధాలు ఉండేవని మనమే తప్పుచేసి మోడీని దూరం చేసుకున్నామని దానివల్ల ప్రస్తుతం తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అంటే చంద్రబాబుకు పడదని కేవలం పవన్ కళ్యాణ్ వారిద్దరిని కలిపారని అన్నారు. 2024 జరిగిన ఎన్నికల్లో కూడా మనం ఒంటరి పోరాటం చేసినప్పటికీ 40 శాతం ఓటు బ్యాంకు సాధించామని అయితే చంద్రబాబు నాయుడు విజయం సాధించి అధికారం సొంతం చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ బలం పెరిగిందని రానున్న 2029వ ఎన్నికల్లో వైసీపీ బీజేపీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళితే మంచిదని ఇది నా వ్యక్తిగత అభిప్రాయంగా జగన్మోహన్ రెడ్డికి సూచిస్తున్నారని తెలిపారు. అయితే దీనిపై నిర్ణయం పూర్తిగా జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. పాకిస్తాన్ కి చెందిన ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిన ఏకాక వ్యక్తి నరేంద్ర మోడీ అని దేశం ఆయన నాయకత్వాన్ని కోరుతుందని గుర్తు చేశారు. మోడీ ఆలోచన పాకిస్థాన్లోని పేద ప్రజలను చంపటం కాదని అక్కడ ఉన్న ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయటమేనని అన్నారు. అందుకు దేశ ప్రజలంతా ఆయన వెంట నిలబడతారని గుర్తు చేశారు నూతన వైసీపీ పార్టీ కార్యాలయానికి అవసరమైనటువంటి వసతులను కల్పించినటువంటి కన్వీనర్ అనూప్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి వీరి చలపతిరావు నాయకులు రాధాకృష్ణారెడ్డి, అన్ని మండలాల కన్వీనర్లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వేసవిలో వచ్చే వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోండి



## ప్రభుత్వ హెూమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇనమడుగు హెూమియోవైద్యశాల వారు ప్రభుత్వం నిర్ణయించిన బీట్ ద హీట్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రోగ్రామ్ ప్రభుత్వ హెూమియో వైద్యులు డా కరుణాకర్ మాట్లాడుతూ.. ఎండ వేడిమిని ఏల అధికమించాలో, వేసవిలో వచ్చే వ్యాధులు ముఖ్యముగా వడదెబ్బ, నొప్పులు, దురద, దద్దుర్లు చెమటకాయలు గురించి వివరించి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వచ్చాక అనుసరించాల్సిన పద్దతులు గురించి వివరించడమె కాకుండా ఎదురుగా ఉన్న అల్లోపతి వైద్యశాలలోని అశా కార్యకర్తలుకు, స్టాఫ్‌కు సన్ స్ట్రోక్ హెూమియోపతి ప్రివెంటివ్ మెడిసిన్‌ను ఇవ్వడం జరిగింది. అలాగే వేసవిలో వచ్చె వ్యాధులకు హెూమియోలో మంచిమందులు ఉన్నాయని తెలిపారు. అంతె కాకుండ వెడిని తగ్గించె మార్గాలలో ఉన్నతమైనది చెట్లను నాటడముతోపాటు దాని వల్ల కలిగె ఉపయోగాలను అక్కడివారికి వివరించారు. ఈ ఎండాకాలంలో చల్లని మంచినీటిని అందించె చలివెంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జీవకోటి మూగజీవాలకు కుడ ఇలాంటి పరిస్థితులను కల్పించడం ద్వారా వాటిని రక్షించడం కాదు తద్వార పర్యావరణాన్ని పరిరక్షించవచ్చును ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ ప్రోగ్రామ్ ప్రభుత్వ హెూమియో వైద్యులు డా కరుణాకర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటెండరు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలియం డీలర్లు విధిగా నిబంధనలు పాటించాలి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కోవూరు చౌదరి బ్రదర్స్ పెట్రోల్ పంప్ దగ్గర గల మీటింగ్ హాల్లో పెట్రోల్ పంపుల డీలర్లు, సేల్స్ ఆఫీసర్లతో కలిసి లీగల్ మెట్రోలాజి వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జోన్ డిప్యూటీ కంట్రోలర్ కె.ఇస్సాక్ పాల్గొని, ప్రపంచ మెట్రాలజీ దినోత్సవం సందర్భంగా మెట్రాలజీ ప్రాముఖ్యతను వివరించారు. లీగల్ మెట్రోలాజి చట్టం ప్రకారం పెట్రోలియం పంపుల డీలర్లు పాటించవలసిన నిబంధనలపై వివరంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్రోలియం ఉత్పత్తుల డెలివరీ సరైనదేనా అని వినియోగదారులు ప్రశ్నించినప్పుడు, కొలత సరిగ్గా ఉందని చూపించేందుకు తప్పనిసరిగా ఐదు లీటర్ల పరిమాణ కొలత పరికరముతో సరి చూపించాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని సూచించారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందేందుకు ఇది చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.ఈశ్వరరావు కూడా పాల్గొని, పెట్రోలియం పంపుల డీలర్లు పాటించవలసిన నియమాలు, డ్యూ డేట్ ప్రకారం ఖచితముగా ముద్రలు వేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు పెట్రోల్ పంప్‌ల డీలర్లు తమ వద్ద ఉన్న 5లీటర్ల కొనికాల్ మెసర్ పరికరం తో కొలతలు సరి చుకొన్న




తరువాతే తమ వ్యాపారం మొదలు పెట్టాలని సూచించారు. నెల్లూరు డివిజన్ లీగల్ మెట్రోలాజి ఇన్స్పెక్టర్ ఎస్.కె. రియాజ్ అహ్మద్ గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డీలర్లలో చట్టాలపై అవగాహన పెరిగేలా చేయడం, వినియోగదారుల హక్కులను కాపాడే దిశగా లీగల్ మెట్రోలాజి శాఖ కృషి చేస్తున్నది.

# ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద మండలంలో అర్హులైన ఇంటి నీవేషణ స్థలాలు పక్కా గృహాలకు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వం అందరికీ ఇల్లు అనే పథకాన్ని అమలు చేసిందన్నారు. సంబంధిత యాప్‌లో సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే మండలంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేసుకున్న లబ్ధిదారులు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే వారు పరిశీలించి రేగులైజ్ చేస్తారన్నారు కావున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఘనంగా పాదర్తిని సత్కరించిన గుడ్లూరు ఆర్యవైశ్య సంఘం



**కావలి, మేజర్‌న్యూస్ :** జ్ఞాని జైల్ సింగ్ నేషనల్ మెమోరియల్ అవార్డు గ్రహీత డాక్టర్ పాదర్తి నాగరాజును శనివారం గుడ్లూరు ఆర్యవైశ్య సంఘ కిరణాల మర్చంట్ అసోసియేషన్ వారు ఘనంగా సత్కరించారు. ఆర్య వైశ్య ప్రముఖులు సేవా తత్పరులు అందరివాడు అమరావతి జ్యోతి, ఇజం టీవీ పాత్రికేయులు అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన పాత్రికేయ రంగంలో తను చూపిన చొరవకు తను చేసిన సేవకు ఏపీజేయు ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డ్స్ కార్యక్రమంలో జ్ఞాని జైల్ సింగ్ స్మారక జాతీయ అవార్డును అందుకోవడం అభినందనీయమని బీజేపీ మండల శాఖ నాయకులు ఈ సుధాకర్ నివాసాలు ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగాపాదర్తి నాగరాజు ను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు కిరాణా మర్చంట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఐల పెంపుపై కసరత్తు

- కొందరికి తప్పని ఉద్వాసన



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ రెవెన్యూ భాగంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లను పెంచే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం ఈ విభాగంలో 6 మంది రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. ఇప్పటికే ఇద్దరు రెవిన్యూ ఆఫీసర్లను తీసుకోవడం జరిగింది. గతంలో ముగ్గురు రెవెన్యూ ఆఫీసర్లు ఉండగా గత కమిషనర్ ఆ పోస్ట్ ను కుదించి ఒక రెవెన్యూ ఆఫీసర్ మాత్రమే ఉంచడం జరిగింది. ప్రస్తుత కమిషనర్ నందన్ నగరపాలక సంస్థలో ప్రక్షాళన చేపట్టారు. అందులో భాగంగా రెవెన్యూ విభాగం పై ప్రత్యేక దృష్టి పెట్టి ఇద్దరు రెవెన్యూ ఆఫీసర్లను నియమించారు. గతంలో ఉన్న ఒకే ఒక రెవెన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లాను ఇంజనీరింగ్ విభాగం సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. ప్రస్తుతం నగరపాలక సంస్థలో ఇద్దరు రెవెన్యూ ఆఫీసర్లు ఉన్నారు. వీరితోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను పెంచే ఆలోచనలో కమిషనర్ ఉన్నట్లు తెలిసింది. దీంతో నగరపాలక సంస్థలో ప్రస్తుతం ఉన్న రెవిన్యూ ఇన్స్పెక్టర్లలో కొందరికి ఉద్వాసన పలికి వారి స్థానంలో కొత్త వారికి రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా అవకాశం కల్పించనున్నారు. ఎక్కువ సంఖ్యలో రెవిన్ ఇన్స్పెక్టర్లను తీసుకొనే అవకాశం ఉంది. గతంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన ముగ్గురు రెవెన్యూ ఇన్స్పెక్టర్లకు మళ్లీ అవకాశం కలిగించనన్నారు అని తెలిసింది. ప్రస్తుతం ఉన్న వారిలో ఇద్దరిని తొలగించే అవకాశం ఉందని సమాచారం. అదేవిధంగా కొందరు వార్డు సచివాలయాలలో పనిచేసే అడ్మిన్లు తమకు రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా అవకాశం కల్పించాలని కోరినప్పటికీ వారిని కమిషనర్ తిరస్కరించినట్లు సమాచారం. మొత్తం మీద నగరపాలక సంస్థ లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోస్టులు పెంపుపై అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. రెండు రోజుల్లో కొత్త ఆర్ఐలు బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని తెలిసింది.

# ఉదయగిరిలో జనసేన బలోపేతానికి ప్రత్యేక కృషి

● పార్టీపట్ల అనూహ్యంగా ఆకర్షితులవుతున్నజనాలు ● నియోజకవర్గ సమన్వయకర్త కొట్టే





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని, కూటమి అధికారంలో ఉన్న తమ పార్టీ నేత విధివిధానాలపట్ల ఆకర్షితులవుతున్న ప్రజలు అనూహ్యంగా తమ పార్టీలో చేరుతున్నారని ఉదయగిరి నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త కొట్టే వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలం తోటలచెరువుపల్లి మజరా సాతువారిపల్లిలో పలువురు జనసేనపార్టీలో చేరే కార్యక్రమంలో వెంకటేశ్వర్లు అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వరికుంటపాడు మండల జనసేన అధ్యక్షుడు పఠాన్ రసూల్, మండల ఉపాధ్యక్షుడు యాదగిరి ప్రభాకర్‌రావుల ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాతువారిపల్లికి చెందిన 20 కుటుం బాలకు చెందిన దాదాపు 50మంది జనసేన పార్టీలో చేరారు. వారందరికీ కొట్టే వెంకటేశ్వర్లు పార్టీకండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీబలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని, వరికుంట పాడు మండలంలోని పలుగ్రామాల్లో అనేకమంది జనసేనవైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ తొలినుండి అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోరుకుంటుండడంతోపాటు అనేక పేద వర్గాలకు తన స్వంత నిధులు కూడా సాయమందించారన్నారు. నేడు అధికారంలో ఉంటూ అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం కోసం ఎవరూ ఊహించని రీతిలో కృషిచేస్తూ చర్యలు తీసుకుంటున్నారని, దాంతో ప్రజలు అధికంగా జనసేన వైపు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పార్టీలో చేరినవారికి తాము అండగా ఉంటామని, ఎలాంటి సమస్యలున్నా పరిష్కారానికి తమవంతుగా కృషిచేస్తామని, వారు పార్టీ పటిష్టతకు, బలోపేతానికి తమవంతుగా కృషిచేయాలని ఆయన సూచించారు. వరికుంటపాడు మండలంలో పార్టీని మరింతగా బలోపేతంచేసేందుకు కృషిచేస్తున్నామని మండల జనసేన అధ్యక్షుడు పఠాన్‌రసూల్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం, పవన్‌కళ్యాణ్ అందుకు చేస్తున్న ప్రత్యేక కృషిని ప్రజలకు వివరిస్తున్నామని, దాంతో పలువురు పార్టీపట్ల అత్యంత నమ్మకం కలిగి చేరుతున్నారని రసూల్ పేర్కొన్నారు. మండల జనసేన ఉపాధ్యక్షుడు, యువనాయకుడు యాదగిరి ప్రభాకర్‌రావు ప్రసంగిస్తూ అభివృద్ధి ఆశయంగా సంక్షేమం లక్ష్యంగా, పారదర్శకపాలన సంకల్పంగా పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పయనం సాగిస్తున్నారని, ఆయన ఆశయాలు, పార్టీ విధానాలపట్ల పలువురు ఎంతో సంతృప్తి చెందుతూ పార్టీపట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. మండలంలో పార్టీని మరింతగా బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తామని ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి అల్లూరి రవీంద్ర, ఉదయగిరి మండల అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, సీనియర్ నాయకులు మేడిద వెంకట్, రామచైతన్య, కార్యకర్తలు నిఖిల్, హరీష్, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీహోల్డ్ భూములకు మోక్షం కల్గించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం డిఫారం పట్టాలుగా ఇచ్చిన రైతులకు చెందిన భూములను శాశ్వతపట్టాలుగా (ఫ్రీహోల్డ్) మార్చగా నేటి ప్రభు త్వం వాటి ప్రక్రియను నిలిపివేసిందని, దాంతో పలువురి ఆశలు అడియా శలై నిరుత్సాహంగా ఉన్నారు. ఆ ఫ్రీహోల్డ్ భూములకు మోక్షం కల్గించా లని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 20సంవత్సరాలకు క్రితం ప్రభుత్వం డిఫారం పట్టాగా రైతులకు ఇచ్చిఉంటే అలాంటివారికి ఫ్రీ హోల్డ్ అంటూ వైసిపి ప్రభుత్వం పలువురు రైతులకు ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆ భూములను విక్రయిం చుకోవచ్చని, రిజిస్టర్ చేసుకోవచ్చని నిర్ణయించారు. దాదాపు రెండేళ్ళకితం ఈ సర్టిఫికేట్లు ఇవ్వడంతోపాటు ఆన్‌లైన్‌లో ఆయా పొలాలకు సంబంధించి 2023లో ఫ్రీహోల్డ్ చేయబడిందని నమోదు చేశారు. కానీ తీరా చూస్తే ఈ నూతన ప్రభుత్వం ఫ్రీహోల్డ్ అంశాన్ని పెండింగ్‌లో ఉంచింది. దాంతో ఆ సర్టిఫికేట్లు పొందిన రైతులు తీవ్ర నిరాశకుగురై ఆవేదన చెందుతున్నారు. తమకు 20సంవత్సరాలకు ముందు ఇచ్చిన డిఫారం పట్టాలు శాశ్వత పట్టాలుగా మారనున్నాయని సంబరపడ్డ రైతులు దిగాలు చెంది ఉన్నారు. ప్రభుత్వం ఈవిషయమై పరిశీలించిన కొత్తగా ఇవ్వకున్నా ఇప్పటివరకు ఇచ్చి న ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు ఇచ్చివారికి చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విధానంలో గత ప్రభుత్వం అనేకఅవకతవకలకు, అక్రమాలకు పాల్పడిం దని, పలువురి డిఫారం భూములను స్వాహాచేశారని, తదితర కారణాలతో ఈ ప్రభుత్వం నిలిపివేసిందని చెబుతున్నారు. కానీ సక్రమంగా అర్హులకలిగి డిఫారం పట్టాలు పొంది గత ప్రభుత్వంలో ఫ్రీహోల్డ్ అని సర్టిఫికేట్లు ఇవ్వబ డిన నిజమైన రైతులకు ఈనిబంధనలు వర్తింపజేయాలని కోరుతున్నారు. గతంలో ఇచ్చిన ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్లుతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళితే ప్రభుత్వం నిలిపివేసిందని, ఈ భూములు రిజిస్ట్రేషన్ కాజాలవని చెబుతున్నారు. ఇటీవల ఈ విషయమై ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఓ సమావేశం నిర్వహించినా ఫ్రీహోల్డ్ భూములకు మోక్షం లభించలేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా పాలకులు పరిశీలించి సక్రమంగా ఉన్న ఫ్రీహోల్డ్‌పొందిన భూములు రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ఆత్మకూరులో నేటి తిరంగా యాత్రకు తరలిరావాలి : మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఆదివారం సాయంత్రం పెద్దఎత్తున తిరంగా యాత్ర నిర్వహిస్తామని, అన్నివర్గాల వారు ఈ కార్యక్రమానికి తరలిరావాలని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు. ఆయన శనివారం కూటమి నాయకులతో తమ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం కూడా నిర్వ హించారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి ఎల్‌ఆర్‌పల్లి, సోమశిలరోడ్డు సెంటర్, బివిఎస్‌ఆర్ సెంటర్, మున్సిపల్‌బస్టాండు, వైశ్యాబజార్‌ల మీదుగా సత్రం సెంటర్ వరకు తిరంగాయాత్ర జరుగుతుందని ఆయన పేర్కొ న్నారు. పెహల్గామ్‌దాడి, ఆపరేషన్ సింధూర్ గురించి ప్రజలకు తెలియజేస్తామన్నారు. నియోజ కవర్గంలోని ఆరుమండలాలు, ఒక మున్సిపాలిటీ నుండి దేశభక్తులు విరివిగా తరలివచ్చి యాత్రను సయప్రదం చేయాలని మంత్రి కోరారు. ఏపార్టీ జెండాలకు యాత్రలో అనుమతి లేదని, జాతీయ జెండా మాత్రమే ఉంటుందన్నారు. ఉగ్రవాదులపై వీరోచింతగా పోరాడిన భారతసైనికులకు భరోసా కల్పించేలా ఈయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. యావత్‌ప్రపంచానికి మనదేశ రక్షణదళాల కీర్తిని తెలియజేయాలని, భారత్‌మాతాకిజై, వందేమాత రం నినాదాలతో యాత్రలో మార్మోగించాలని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రజలంతా భద్రతాదళాలకు, భారతదేశానికి, ప్రధాని నరేంద్రమోడికి తోడుగా ఉన్నామని తెలియ జేసేలా రాష్ట్రమంతటా ఈ యాత్రలు జరుగుతు న్నాయన్నారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిల సారధ్యంలో తిరంగా



యాత్ర జరుగుతుందని ఆయన తెలిపారు.

## అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ ఏర్పాటు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం, ముత్తుకూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌కు కంపెనీ ఆపరేషన్ ఓరియంటేషన్‌పై అదానీ ఫౌండేషన్ రెండు రోజుల వర్క్‌షాప్‌ను కృష్ణపట్నం కేంద్రంగా నిర్వహించింది. శనివారం ఈ కార్యక్రమాన్ని జరిపారు. కంపెనీ ఆపరేషన్ యొక్క ఆర్థిక అంశాలు, దాని చట్టపరమైన సమ్మతిని నెరవేర్చడంపై జ్ఞానాన్ని అందించడానికి, అదానీ ఫౌండేషన్ కృష్ణపట్నంలోని అమ్మ రిసోర్స్ సెంటర్, ముత్తుకూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ యొక్క కామన్ కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ హాల్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్క్‌షాప్‌లో రైతు ఉత్పత్తిదారు కంపెనీని ఏర్పాటు చేయడం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ముత్తుకూరు రైతు ఉత్పత్తిదారు కంపెనీ తరపున కె.శివరాం ప్రసాద్ శర్మ, మధుసూదన్ శర్మ, మొలకయ్య, కె.సునీల్ కుమార్ రాగాల వెంకట రమణయ్య, కట్టా శ్రీనివాసులు హాజరయ్యారు. 20 మంది రైతు లకు రైతు ఉత్పత్తిదారు కంపెనీ కార్యకలాపాల చట్టపరమైన అంశాలు తెలియజేశారు. కార్యక్రమంలో పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని తహసిల్దార్ శ్రీ రామకృష్ణ తమ రెవిన్యూ సిబ్బందితో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ కార్యాలయం భవనంపై చెట్లు ఆకులురాలి, చెత్త చేరడంతో తమ రెవిన్యూ సిబ్బందితో శుభ్రం చేయించారు. అలాగే తాహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిపెంచడం భావితరాలకు ప్రయోజనకరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మొక్కలు నాటిపెంచడం భావితరాలకు అత్యంత ప్రయోజనకరమని, నేటి తరానికి ఉపయోగకరమని ఆత్మకూరు పంచాయతీరాజ్‌శాఖ డియియి ఏడుకొండలు పేర్కొన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో తమ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు విరివిగా నాటి పెంచితే పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత మెరుగ్గా ఉంటుందన్నారు. సమాజంలో అందరూ తమవంతుగా అవకాశం ఉన్నచోట్లంతా మొక్కలు నాటి వాటిని పెంచిపోషించాలని ఏడుకొండలు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పిఆర్‌సబ్‌డివిజన్ ఏయి ఖాదర్‌మస్తాన్, పిఎల్‌యు ఏయి మల్లికార్జున, మావిక్, సీనియర్ అసిస్టెంట్ గౌస్‌బాషా, జూనియర్ అసిస్టెంట్ సంపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ వసూళ్లపై పూర్తి స్థాయి దృష్టి సారించండి

## కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు, అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను పన్నుల ద్వారా సేకరించిన మొత్తాలనుంచే కేటాయించగలమని, కావున రెవెన్యూ వసూళ్లపై పూర్తి స్థాయి దృష్టి సారించాలని కమిషనర్ వైఓ నందన్ రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సచివాలయాల మేరకు నిర్దేశించిన లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని, వారి దైనందిన పురోగతిపై ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంభందించిన భవనాల బకాయిలకు సంభందించి నివేదికలను సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. మొండి బకాయిదారుల గృహాలు, ఇతర ఆస్తులకు సంభందించిన విద్యుత్ కనెక్షన్లు, తాగు నీటి కనెక్షన్లను తొలగించేలా చర్యలు తీసుకుని, పన్నుల వసూళ్ళ లక్ష్యాలను వంద శాతం సాధించాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటి సర్వేలను క్రమం తప్పకుండా నిర్వహించి పన్ను పరిధిలోకి వచ్చే అన్ని ఆస్తుల వివరాలను నమోదు చేయాలని, అన్ని ఆస్తులకు అసెస్మెంట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శరత్, శ్రావణ్, లోక నాథం, కార్తీక్ రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

# అధిక లోడ్ పట్ల ఏఈలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఈ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వేసవిలో విద్యుత్ అధిక లోడ్ పట్ల ఏఈలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ సూచించారు. శనివారం టౌన్ డివిజన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్లపై ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ నెంబర్, సంబంధిత లైన్ మెన్ నెంబర్ పెయింట్‌తో పెద్ద అక్షరాలతో వేయించాలని అధికారులను ఆదేశించారు. అధికలోడ్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్ అయ్యే అవకాశాలు ఉన్నాయని, ఏఈలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పెండింగ్ వర్క్ ఆర్డర్ల వెంటనే క్లియర్ చేయాలని తెలిపారు. ప్రతి విద్యుత్ బిల్లు లోను క్యూఆర్ కోడ్ ముద్రించడం జరిగిందన్నారు దాన్ని స్కాన్ చేసి బిల్లును చెల్లించవచ్చున్నారు. దీనిపై వినియోగదారులకు అవగాహనా కల్పించాలన్నారు. సూర్య ఘర్ పథకంపై విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. సర్వీసుల విడుదల విషయంలో జాప్యంను సహించబోనని తెలిపారు. శుక్రవారం రోజున చైర్మన్ తెలిపిన విధంగా క్రీపర్స్ అల్లుకుని ఉండకూడదని, పగటి పూట విద్యుత్ వెలుగులు లేకుండా ఉండాలని ఇవి 2 నెలలలో పూర్తిచేయాలని తెలిపారు. విద్యుత్ రెవిన్యూ బకాయిలు కూడ ఎక్కువుగా ఉన్నాయని వెంటనే బకాయిలు వసూళ్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం.శ్రీధర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళీ, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్ అసిస్టెంట్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

# ఆత్మకూరులో నేడు భారీఎత్తున తిరంగాయాత్ర

## మంత్రి ఆనం రాక



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారతరక్షణదళాల పరాక్రమాన్ని కీర్తిస్తూ ఆత్మకూరులో కూటమి ఆధ్వర్యంలో భారీ ఎత్తున జాతీయజెండాలతో ఆదివారం సాయంత్రం తిరంగాయాత్ర నిర్వహించతలపెట్టామని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొంటారని పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, బిజెపి నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి తదితరులు పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రసంగించారు. సాయంత్రం 4గంటలకు ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్దనుండి ఎల్ఆర్‌పల్లి, సోమశిలరోడ్డు సెంటర్, బిఎస్ఆర్‌సెంటర్, జేఆర్‌పేట, మున్సిపల్ బస్టాండు, వైశ్యాబజార్‌ల మీదుగా సత్రం సెంటర్ వరకు ఈ ర్యాలీ నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ఈ ర్యాలీకి విరివిగా ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని వారు కోరారు. ఉగ్రవాదులపై వీరోచితంగా పోరాడిన సైనికులకు భారతదేశం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ తిరంగా యాత్రలు నిర్వహిస్తున్నామన్నారు. మన ఆడపడుచుల కుంకుమను చెరిపేసిన ఉగ్రవాదులపై ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతీకారం తీర్చుకొని యావత్ ప్రపంచానికి మన దేశ రక్షణదళాల కీర్తిని చాటడమే తిరంగా యాత్ర లక్ష్యమని, ఏపార్టీల జెండాలు లేకుండా కేవలం ఒకేఒక్క భారతదేశ జెండాతోనే భారత్‌మాతాకిజై, వందేమాతరం నినాదాలతో దేశ ఔన్నత్యం, ఖ్యాతిని దశదిశలా చాటిచెప్పేలా తిరంగాయాత్ర జరుగుతుందని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విరివిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు సుంకరపెంచలచౌదరి, కేతా విజయ భాస్కరరెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు కంది మల్లికార్జునరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌కు యుద్ధం అవసరమా

● తిరంగా యాత్రలో ఎమ్మెల్యే సోమిరెడ్డి సూటి ప్రశ్న





**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో పాకిస్తాన్‌కు యుద్ధం అవసరమా అంటూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూటి ప్రశ్న వేశారు. శనివారం సాయంత్రంకూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తిరంగా యాత్ర మండల కేంద్రంలో జరిగింది. ఎమ్మెల్యేతోపాటు కూటమి నాయకులు హాజరయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో నాయకులు కార్యకర్తలు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆఫీస్ సెంటర్ వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు తిరంగా యాత్ర ర్యాలీ జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. వారం రోజులకే పాకిస్తాన్ యుద్ధంలో చేతులు ఎత్తేసిందని విమర్శించారు. ఉగ్రవాదాన్ని పెంచే పోషిస్తూ భారతదేశం పైకి యుద్ధానికి వస్తారా అంటూ ఆయన అన్నారు. పాకిస్తాన్ యుద్ధం చేయడం వల్ల ఎంతో నష్టపోయిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, సురేష్ బాబు, దండు శ్రీనివాసులు, ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని మెయిన్‌రోడ్డుపై హనుమాన్ సెంటర్‌లో శనివారం జనసేన నాయకులు చలివేంద్రను ప్రారంభించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో టిడ్కోచైర్మెన్ అజయ్‌కుమార్ ఆదేశాలతో డొక్కాసీతమ్మను స్మరించుకుంటూ ఈ చలివేంద్రను ఏర్పాటుచేశామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటి కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, నాయకులు శ్రీరామ్, ప్రవీణ్, అక్బర్‌బాషా, భానుకిరణ్, వంశీకృష్ణ, వెంకటేశ్వర్లు, తిరుమల, శ్రీను, శ్రీనివాసులు, సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాంత సేవతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండలో నీలగిరి పర్వతంపై వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీన అంకురార్పణతో ప్రారంభమై 17వ తేదీ శనివారం ఏకాంత సేవతో ముగిశాయి. రూపినేని వెంకటేశ్వర్ నాయుడు మాధవి దంపతులు ఉభయకర్తలుగా స్వామివారి కార్యక్రమానికి అవసరమైన సామగ్రిని అందజేశారు. స్వామివారికి ఉదయాన్నే 8 గంటలకు నిత్యార్చన కార్యక్రమం రాత్రి 7 గంటలకు శ్రీ వీరాంజనేయ స్వామి వారికి సహస్రనామార్చన రాత్రి 8 గంటలకు శ్రీవారికి ఊంజల సేవ మంగళహారతి ప్రసాద వితరణ జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ చార్యులు తిరుమల వేద పండితులు తనూజ్ విష్ణువర్ధనాచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆలయ పాలక మండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు.